నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

సోమవారం 8-1-2024 పేజీలు 6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం | విజయనగరం శ్రీకాకుళం




### వెస్ట్‌లో ముగిసిన

# ఆడుదాం ఆంధ్రా!

### ఆడారి ఆనంద్ ఆధ్వర్యంలో ఆదిరిన క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు విన్నర్స్‌కి రూ. 2లక్షలు జ్ఞాపిక అందించిన రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :** విశాఖ పశ్చిమ నియోజకవర్గ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద కుమార్ నిర్వహించిన జగనన్న విశాఖ పశ్చిమ క్రికెట్ లీగ్ మ్యాచ్లు అభినందనీయమని వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి గారు అన్నారు. పారిశ్రామిక ప్రాంతం జింక్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన జగనన్న పశ్చిమ క్రికెట్ లీగ్ మ్యాచ్లు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో యువత అభివృద్ధి కోసం ఉపాధి కల్పన కోసం ఎలాంటి కృషి చేస్తున్నారో దానికి దీటుగా పశ్చిమ నియోజకవర్గం లో ఆడారి ఆనంద్ కుమార్ కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే నిరంతరం ప్రజా సేవలో తల మునకలై ఉన్న నాయకులకు క్రికెట్ మ్యాచ్ పెట్టి వారిలో నూతన ఉత్సాహం కల్పించాలని ఆలోచన రావడం ఎంతో ఉన్నతమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని పశ్చిమంలో ఆనంద్ కుమార్‌ని గెలిపించుకోవాలన్నారు. అనంతరం మొదటి స్థానంలో నిలిచిన జిహెచ్ఎస్ ( 92) వార్డు టీంకు రూ. 2 లక్షల నగదు బహుమతిని, రెండవ స్థానంలో నిలిచిన కె ఐ డబ్ల్యు ఎస్ (61) వ వార్డు చెందిన టీంకు లక్ష రూపాయలు నగదు బహుమతిని , మూడవ స్థానంలో నిలిచిన ప్రియ ఎన్ఏడి ఎలివన్స్(89) వ వార్డు టీంకు రూ. 50 వేలు నగదు బహుమతి ని బీసీ నాయకులు , రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య, వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, ప్రభుత్వ మిగతా 2లో

# విశాఖ ఎంపీ సీటు యాదవులకే!

## యోచిస్తున్న వైసీపీ అధిష్టానం



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :** ఏపీలోనే ప్రతిష్టాత్మక విశాఖ ఎంపీ సీటు బరిలో యాదవులకు ప్రాధాన్యం కల్పించనున్నారు. ఇప్పటికే పార్టీకి సంబంధించి విశాఖలో అనేక విధాలుగా పరువు పోగొట్టుకున్న వైసీపీ యాదవులకు ఈ విధంగా లబ్ధి కలిగించి న్యాయం చేయాలని తలపించినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే విశాఖ నేతలతో పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ పలుమార్లు మంతనాలు జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. విశాఖలో యాదవులకు సముచిత స్థానమే ఉంది. విశాఖ తూర్పుతో పాటు గాజువాక ప్రాంతంలోనూ యాదవులకు భారీ సంఖ్యలో ఓట్లున్నాయి. అంతేకాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో 34స్థానాల్లో యాదవులకు ఒక్కసారీ ఏ విధంగానూ న్యాయం జరగలేదని ఆ సామాజిక వర్గ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పొరుగు ప్రాంత నేతలు, అగ్ర వర్ణాలకే విశాఖ ఎంపీ సీటు దక్కేది. దీంతో బీసీల్ని దృష్టిలో పెట్టుకుని ఈ సారి యాదవులకు సముచిత స్థానం ఇప్పించే యోచనలో వైసీపీ అధిష్టానం ఉంది.

**వంశీ వెళ్లిపోవడంతో ఆలోచన**

ఎమ్మెల్సీ, సీనియర్ నేత వంశీకృష్ణ శ్రీనివాస్ ఇటీవల వైసీపీని వీడి జనసేనకు వెళ్లిపోయారు. ఆయనకు మంత్రి పదవి గానీ మేయర్ సీటు ఇస్తారని వైసీపీ అప్పట్లో ఆఫరిచ్చింది. అయితే అవేవీ ఇవ్వకపోవడంతో ఆయన ఆలకబూని పార్టీని వీడి వెళ్లిపోయారు. అంతేకాకుండా విశాఖలోని పార్టీ పరిస్థితులతో పాటు తనకు జరిగిన అన్యాయాన్ని నేరుగా సీఎం జగన్‌కు 21పేజీల లేఖ కూడా రాశారు. దీంతో అధిష్టానం మరోసారి ఆలోచనలో పడిరది. యాదవులకు న్యాయం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఫలితాలు తారుమారయ్యే ప్రమాదముందని ఇక్కడి నేతలూ హెచ్చరిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు విశాఖ తూర్పు అసెంబ్లీ టిక్కెటిచ్చే అవకాశం ఉంది. పొరుగు జిల్లాకు చెందిన వైవీ సుబ్బారెడ్డికి ఆఫరిచ్చినా ఆయన తన కుమారుడికి పదవి ఇప్పించాలని కోరుతున్నారు. అప్పట్లో విజయసాయిరెడ్డికి సీటిద్దామన్నా అదీ కుదరలేదు. దీంతో వైసీపీ తరఫున విశాఖ ఎంపీ సీటు ఎవరికి వస్తుందోనని అంతా వేచి చూస్తున్నారు.

**వైసీపీకి దెబ్బమీద దెబ్బ**

విశాఖ వైసీపీలో ముసలం ఏర్పడిరది. తొలినుంచీ గాజువాక పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న తిప్పల దేవన్‌రెడ్డి రాజీనామా చేశారు. సాక్ష్యాత్తూ జనసేనాని పవన్ కల్యాణ్‌పైనే పోటీ చేసి గెలిచిన తిప్పల నాగిరెడ్డి కుటుంబం ప్రస్తుతం వైసీపీ తీరుపై గుర్రుగా ఉంది. తమ కుటుంబానిని ఈసారి టిక్కెట్ లేదని వైసీపీ తేల్చేయడంతో వారంతా వేరు కుంపటి పెట్టేందుకు సిద్ధమైపోయారు. అంతేకాకుండా మిగతా 2లో

# అమ్మ నిద్రపోతోంది..ఇంకా లేవలే!

### --విశాఖలో మరో విషాదం

### ఐదురోజులుగా ఇంట్లోనే వృద్ధ మహిళా శవం

### మానసిక స్థితిలో కొడుకూ గుర్తించని వైనం

**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :** విశాఖలో మరో విషాదం చోటు చేసుకుంది. ఐదు రోజులుగా ఓ ఇంట్లో ఓ వృద్ధురాలి శవం ఉన్నా సాక్ష్యాత్తూ ఆమె కుమారుడు సైతం గుర్తించలేకపోయాడు. కుళ్లిన శవం వల్ల దుర్వాసన రావడంతో అపార్ట్‌మెంట్ వాసులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందజేశారు. వివరాలిలా ఉన్నాయి. పెదవాల్తేరు కురుపాం టవర్స్‌లోని ఫ్లాట్ నంబర్ 203లో ఇనగంటి శ్యామల (67), తన కుమారుడు శరవణ్ కుమార్ (27)తో కలిసి ఉంటోంది. ఆమె భర్త బాల సుబ్రహ్మణ్యం ఎల్ఐసీలో పని చేరి రిట్కెరయ్యాక మృతి చెందారు. ఇదిలా ఉంటే ఈ నెల 1న ఆమె గుండెపోటుతో మృతి చెందినట్టు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. సోఫాలో కూర్చునే ఆమె మృతి చెందడంతో అక్కడే కుప్పకూలి ఉండిపోయారు. అయితే ఇది కుమారుడు శరవణ్ సైతం గుర్తించలేకపోయాడు. ఐదురోజులవుతున్నా ఇంట్లో ఉన్న పండ్లు, కూరగాయలు తింటూ బతికేశాడు. ఐదురోజులుగా కుళ్లిన శవం నుంచి దుర్వాసన రావడంతో అపార్ట్‌మెంట్ వాసులు గుర్తించి శనివారం సాయంత్రం మిగతా 2లో

కులం మతం చూడకుండా జగన్ పాలన

# పండుగలా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ప్రారంభం

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు

విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :కులం మతం చూడకుండా ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా పరిపాలన సాగిస్తున్నారని వైసీపీ జిల్లా సమన్వయకర్త కోలా గురువులు అన్నారు. ఎండాడ వైసీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్నారని పండుగలా ఈ కార్యక్రమం జరుగనుందన్నారు. జగన్ ఆదేశాలు మేరకు అంబేద్కర్ అశయాలను అనుసరిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. విగ్రహం అవిష్కరణ పురస్కరించుకుని 175 నియోజకవర్గాలలో పండగ వాతావరణంలా చేయాలని జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ పండుల రవీంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మిగతా 2లో

# మీ గిఫ్టుకో నమస్కారం..!

### జీవీఎంసీ సంక్రాంతి కానుక తిరస్కరణ

### జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :సంక్రాంతి గిఫ్టు తనకు అక్కర్లేదని జీవీఎంసీ జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ తిరస్కరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగర ప్రజల ముక్కు పిండి మరీ వసూలు చేసిన పన్నులతో అధికార పార్టీ విహారయాత్రలు, విలువైన బహుమతులను అందించే కార్యక్రమానికి తాను ముందు నుంచి దూరంగానే ఉన్నానని, అలాంటి కానుకలను వ్యతిరేకిస్తూనే ఉన్నానన్నారు. ఈ ఏడాది కూడా సంక్రాంతి కానుకలను తిరస్కరించానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవకుడిగా ఉండాల్సిన కార్పొరేటర్లు, విలాసాలు విహారయాత్రలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సమంజసం కాదని ఆ గిఫ్టులను తిరస్కరిస్తున్నానని చెప్పారు. ఒకపక్క వార్డుల్లో కనీసం తాగునీరు, మురుగనీరు పారుదల, విద్యుత్ దీపాల విషయంలో సరైన సంతృప్తిని ప్రజలకు ఇవ్వలేక సతమతమవుతున్న ఈ సమయంలో మేయర్, కమిషనర్‌లు ఈ విధంగా కార్పొరేటర్లు కు 20వేల రూపాయలు విలువ చేసే లైఫ్ స్టైల్ గిఫ్ట్ కూపన్ ఇవ్వడం ప్రజాస్వామ్యంలో సిగ్గుపడే విషయంగా భావిస్తున్నానన్నారు. ఇలాంటి విషయాల్లో ఆలోచించే బదులు ప్రజలకు ఉపయోగపడే పని చేసినట్లయితే ఎన్నుకున్న ప్రజలకు నమ్మకం ఉంచిన జీవీఎంసీ కి బాధ్యత నెరిగిన వారిగా ఉండేవాళ్ళమన్నారు. అందుకే ఇదే సమయంలో జీవీఎంసీలో ప్రజా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరుతున్నానని చెప్పారు.

### శ్రీ కనక మహాలక్ష్మి

# అమ్మవారికి బంగారు నెక్లెస్

#### బహూకరించిన తుమ్మిడి బ్రదర్స్ అధినేత రామ్ కుమార్, శ్రీనివాస్



విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :విశాఖ వాసుల కోరిన కోర్కెలు తీర్చే అమ్మగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రసిద్ధికెక్కిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి జగదాంబ జంక్షన్‌లోని తుమ్మిడి బ్రదర్స్ అధినేతలు ఆదివారం బంగారు నెక్లెస్‌ను అమ్మవారికి కానుకగా అందించారు. తుమ్మిడి బ్రదర్స్ విశాఖపట్నం చైర్మన్ తుమ్మిడి రామ్‌కుమార్, శ్రీనివాస్‌లు ఏటా అమ్మవారికి కానుకలు సమర్పిస్తూ ఉంటారు. విశాఖలో వ్యాపారం ప్రారంభించినప్పటి నుంచీ అమ్మవారి దీవెనలందుకుంటూ తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవార్కి 16 గ్రాముల 525 మిల్లీ గ్రాముల ఒక బంగారు నెక్లెస్ ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె. శిరీషకి అందజేశారు. వీరికి శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం అందజేశారు.

# ముకుందరావు సాహిత్యం... ప్రపంచ సాహిత్యానికి పట్టాభిషేకం...!

### ప్రతిభా మూర్తి పురస్కార గ్రహీత సదస్సులో డాక్టర్ డివి సూర్యరావు



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :**ప్రపంచ సాహిత్యానికి ముకుందరావు తన రచనల ద్వారా పట్టాభిషేకం చేశారని రచయిత, విమర్శకులు డాక్టర్ డివి సూర్యరావు కొనియాడారు. ఆదివారం మద్దిలపాలెం కళాభారతిలో అజో-విభో- కందాళం, రైటర్స్ అకాడమీ నిర్వహించిన 'ప్రతిభా మూర్తి పురస్కార గ్రహీత యల్లపు ముకుంద రామారావు కృషి సమాలోచన' సదస్సులో అదే నేల అంశంపై సూర్యారావు మాట్లాడారు. ముకుందరావుకు ఏ ఇజాలు, భావాల పట్ల పక్షపాతం లేదన్న విషయం అతని రచనల్లో కనిపిస్తుందన్నారు. తెలుగు నేలపై అటువంటి రచయిత ఉండడం మన అదృష్టంగా భావించాలన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన పసునూరు శ్రీధర్ బాబు మాట్లాడుతూ వలస, వలస వేదనకు గల తేడాను 'వలస పోయిన మందహాసం' కవిత్వం ద్వారా తెలిపారన్నారు. తండ్రి అత్తారింటికి వెళ్లిన కుమార్తె కోసం ఏ విధంగా పరితపిస్తారన్నది ముకుంద రామారావు తన అనుభవాన్ని కవిత్వం ద్వారా బయటపెట్టారన్నారు. ప్రకృతిలో ఓ భాగంగా ఉండాలని ముకుంద రామారావు కోరుకునేవారన్నారు. కాంతిలో ఏముంటుందని కాకుండా, ఆధ్యాత్మికతను దృష్టిలో పెట్టుకుని చదవాలన్నారు. ఆధ్యాత్మికతకు మూఢభక్తికి తేడా ఉందన్నారు. దేవుని ఉనికిని ప్రబలంగా నమ్మేవారే ఇటువంటి రచనలు చేశారన్నారు. అయితే మూఢభక్తిని వీరంతా వ్యతిరేకించారన్నారు. ఇండియాలో ఉన్న నిరసనలలో భక్తి చాలా పాత్ర పోషించిందని ముకుంద రామారావు తెలిపారని చెప్పారు. ప్రేమించడానికి తీరిక లేదు, ద్వేషించడానికి ఎక్కడ ఉందని ఆయన పేర్కొనడం విశేషం అన్నారు. ముకుందరావు రాసిన 'అదే కాంతి' అంశంపై డాక్టర్ కే ఎన్ మల్లేశ్వరి మాట్లాడుతూ ఆ కాలపు మిగతా 2లో

# అంగన్‌వాడీల పోరాటానికి టీడీపీ మద్దతు

### ఎస్మా ప్రయోగించడం హేయమైన చర్య

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్



విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ : అంగన్వాడీల సమ్మెను అణచివేయడానికి ఎస్మాను ప్రయోగించిన రాష్ట్ర ప్రభుత్వ చర్య హేయమైనదని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ఒక ప్రకటనలో విమర్శించారు. సమస్యలను పరిష్కరించడానికి బదులుగా క్రూరంగా అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించి రాక్షసత్వంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. గత 26 రోజులుగా శాంతియుతంగా నిరసనలు తెలియచేస్తూ సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ల జీతాల్లో కోతలు పెట్టడం ద్వారా ప్రభుత్వం వారి పొట్టకొట్టిందని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలి రాజకీయాల్లో

# సమస్యలు లేని విజయనగరంగా మార్చుతాం

### కె.ఎల్.పురం, ధర్మపురి లలో వార్డుల్లో వాటర్ ట్యాంకుల ప్రారంభం



**విజయనగరంబ్యూరో జనవరి 07,మేజర్‌న్యూస్:** విజయనగరం పట్టణాన్ని సమస్యలు లేని నగరంగా మార్చుతామని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి విజయనగరం పట్టణాన్ని రాజీ పడకుండా అభివృద్ధి చేసారని పేర్కొన్నారు. ఆదివారం ధర్మపురి లో 30, 31 డివిజన్ల పరిధిలోను 2 కోట్ల అంచనా విలువతో,, కె.ఎల్ పురం 45, 47 డివిజన్ల పరిధిలోను 1.60 కోట్ల రూపాయల అంచనా విలువతో నిర్మించిన 5 లక్షల కెపాసిటీ గలా వాటర్ ట్యాంక్ లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల తో కలసి మంత్రి ప్రారంభించారు. రెండు చోట్లా జరిగిన బహిరంగ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పట్టణ వాసుల మంచినీటి సౌకర్యం కోసం ఇప్పటివరకూ 7 ట్యాంక్ లను నిర్మించామని, నేటి తో 9 ట్యాంక్ లు అవుతున్నాయని తెలిపారు. శాసన సభ్యులు కోలగట్ల నగర అభివృద్ధికి నిబద్ధత తో పని చేస్తున్నారని కొనియాడారు. అమృత్ పథకం క్రింద మరో 60 మిగతా 2లో

# వృత్తిలో.... సేవలో ముందడుగు

### జిల్లా ప్రజలకు విశేష వైద్య సేవలు

### గిరిజనులకు దిక్సూచిగా ఉన్న డాక్టర్ జగన్మోహన్రావు





పార్వతీపురం రూరల్ జనవరి 7 ( మేజర్ న్యూస్): కొత్తగా ఏర్పడిన మన్యం జిల్లా ప్రజలకు వైద్య పరంగా విశేష సేవలు అందిస్తూ, కేవలం వృత్తిపరంగా కాకుండా సేవా భావంతో ముందుకెళ్తూ అందరి మన్ననలు పొందుతున్న డాక్టర్ జగన్మోహన్రావు రానున్న రోజుల్లో మన్యం జిల్లాకు మరింత విశేష సేవలు అందించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. యువకుడైన ఆయన వృత్తిపరంగా గరుగుబిల్లి ,కొమరడ ,సీతానగరం అరసాడ తదితర పిహెచ్సిలో వైద్య సేవలు అందించిన అనంతరం నూతనంగా ఏర్పడిన మన్యం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం డిఐఓగా ఇస్తూ అదనపు బాధ్యతలను అప్పగించింది. నూతనంగా ఏర్పడిన జిల్లా అయినప్పటికీ తనదైన శైలిలో ముందుకెళ్తూ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందిస్తూ అందరి చూపును ఆకర్షించారు. శాఖా పరంగా ఉన్నతాధికారుల మన్ననను పొందడమే కాకుండా క్షేత్రస్థాయిలో గిరిజనులకు విశేష సేవలు అందించి అందరికీ దిక్సూచిగా డాక్టర్ జగన్మోహన్ మారారు. ప్రస్తుతం మన్యం జిల్లాలో డాక్టర్ జగన్మోహన్ తెలియని వ్యక్తి గాని లేదా వైద్యులు గాని ఉండరంటే అతిశయోక్తి కాదు. వృత్తిపరంగా ప్రస్తుతమైన ప్రోగ్రామింగ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ఆకస్మికంగా పర్యటనలు చేస్తూ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్యంపై ఆరా తీయడం శాఖా పరంగా లోటుపాట్లు ఉంటే వాటిని పరిష్కరించడంలో ఆయన రూటే సపరేటు. పరిస్థితులను బట్టి అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకుంటూ గిరిజనులకు ఉన్నంత అండగా ఉంటూ అవసరమైతే తన సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. అటువంటి అధికారి ప్రస్తుతం జిల్లాలో డిఐఓగా విధులు నిర్వహిస్తూ ఉన్నారు. రానున్న రోజుల్లో మన్యం జిల్లా వైద్య శాఖ పరంగా మరింత అభివృద్ధి చెందాలంటే ఇటువంటి అధికారుల ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పక తప్పదు. డి ఐ ఓ గా సేవలందించిన జగన్ మోహన్ రావు వృత్తి పరంగా ప్రజలకు అందుతున్న సేవలను గమనించేందుకు క్షేత్రస్థాయిలో అనేక పర్యటనలు చేశారని చెప్పాలి .వాస్తవానికి కొమరడ మండలంలో అనేక గ్రామాలు గిరి శిఖరపంచాయతీలు, మిగిలినవి నాగావళి నది పరివాహక గ్రామాలు అయినప్పటికీ అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను చూసేందుకు ప్రాణాలకు సైతం తెగించి తన సిబ్బందితో నాగావళి నదిని దాటుకుంటూ అందర్నీ కట్టిపడేశారు . అధికారిఅంటే కేవలం కార్యాలయమే పరిమితం కాదని ,ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలు పంచుకోవడమే దాని యొక్క ముఖ్య ఉద్దేశం అని సమాజానికి సాటి చెప్పారు. అలాగే జిల్లాలోని గిరిజన పంచాయతీలైన సాలూరు కురుపాం తదితర చోట్ల సుడిగాలి పర్యటన చేసి కాలినడకన కొండలెక్కుతూ మిగతా 2లో

## ఎన్ఆర్ఐ దంత వైద్య విద్యార్థుల రెండు రోజుల సాహస్ర యాత్ర




**తగరపువలస జనవరి 8 మేజర్ న్యూస్** స్థానిక సంగీవలస అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల జాతీయ సేవా పథకం తరుపున రెండు రోజుల సాహస యాత్ర నిర్వించబడింది. సామాజిక బాధ్యత తో పాటు విద్యార్థి తనలో నాయకత్వ, శారీరక ఆరోగ్యం మరియు ఇతర లక్షణాలు అలవర్చుకునేల చేయడం జాతీయ సేవా పథకం ముఖ్య ఉద్దేశం. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా లో లమ్మసింగి లో జనవరి 6 మరియు 7 తరీకుల్లో ఈ శిబిరం నిర్వహించారు. 6 తేదీ రాత్రి అక్కడ బస చేసి 7 తేదీ ఉదయం ట్రెక్కింగ్ కి వెల్లారు. ఇలాంటి కార్యక్రమాలు వలన సామూహిక కలివిడితనం, బాధ్యత పంచుకొని పనిచేయడం లాంటి లక్షణాలు పెరుగుతాయి అని జాతీయ సేవా పథకం అధికారి డా.శివ కుమార్ తెలిపారు. చదువు తో పాటు సమాజం లో ఉన్నత స్థాయి కి వెళ్లేందుకు అన్ని రంగాల్లో సమర్థత అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు వాటికి దోహదపడతాయి అని ప్రిన్సిపల్ డా.ఎల్.వంశీ కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. సుమారు 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. కళాశాల డీన్ డా. పి.వి.సుధాకర్ ఈ బృందాన్ని అభినందించారు.

## అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



**పద్మనాభం,జనవరి7,మేజర్ న్యూస్:** మండలంలో మద్ది గ్రామంలో ఎంపీపీ రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో ధనుర్మాస ఏకాదశిని పురష్కరించుకొని ఆదివారం అయోధ్య రాముని అక్షింతలను భక్తులు భక్తి ప్రపత్తులతో ఇంటింట పంపిణీ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న రామాలయం నుండి అక్షింతలను సాంప్రదాయ పద్దతులతో మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళాలతో ఇంటింటకు తిరిగి అందజేసారు. ఈ సందర్భంగా శ్రీరామ నామంతో హోరెత్తింది. అలాగే ఈ అక్షింతలను పంపిణీ చేసిన వారికి ఇళ్లల వద్ద భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ అక్షింతలతో పాటు అయోధ్య రామాలయ కరపత్రాలను కూడా అందజేసారు. అలాగే పద్మ నాభం గ్రామంలో కూడా ఇ అక్షింతలను భక్తి శ్రద్ధలతో ఈ కార్య క్రమంలో నాయకులు పద్మనాభం, ఎర్రినాయుడు, సన్నిబాబు,పైడిరాజు ,భక్తులు పాల్గొన్నారు.

## 27వ రోజుకు చేరుకున్న అంగన్వాడీలసమ్మె



**గరుగుబిల్లి, జనవరి7, మేజర్న్యూస్:** సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్లు మరియు హెల్పర్లు చేపట్టిన సమ్మె 27వ రోజుకు చేరుకుంది. ఈమేరకు ఆదివారం జీవో నెంబర్ రెండు నురద్దు చేయాలని,ఎస్మా చట్టాన్నిరద్దు చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ జీవో నెంబర్ రెండుకు సంబంధించిన కాపీలను రహదారిపై దగ్ధం చేశారు. ఈసందర్భంగా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కాత్యాయిని, లక్ష్మిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సిబ్బంది 27 రోజులు సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్క రించకుండా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ ఏస్మా చట్టం,జీవో నెంబర్ రెండును ప్రయోగించి అంగన్వాడిసిబ్బం దిని భయభ్రాంతులు చేయడం చాలా అన్యాయమన్నారు. అంగన్వాడీలు సమస్యలుపైన రాష్ట్ర ప్రభుత్వంకక్షసాధింపు చర్యలు మానుకొని వెంటనే చర్చలు జరిపి న్యాయమైన కోరికలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అలా కానీ పక్షములో సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని ఈసందర్భం గా ప్రభుత్వానికి తెలియజే శారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## 10న జరిగే చంద్రబాబు సభను విజయవంతం చేయాలి



విజయనగరం టౌన్ జనవరి 7(మేజర్ న్యూస్):తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న "రా..కదలిరా.." కార్యక్రమం సందర్భంగా జనవరి 10వ తేదీన బొబ్బిలి లో నిర్వహించు భారీ బహిరంగ సభ విషయమై ఆదివారం చర్చించారు. పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో "విజయనగరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం" నిర్వహించారు. "రా కదలిరా" కార్యక్రమమును విజయవంతం చేయుటకు పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు , నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు రాష్ట్ర పార్టీ పరిశీలకులు తోట రత్నం,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, ,పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాదుల వర ప్రసాధ్, ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారు బాబు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నరసింగరావు ప్రధాన కార్యదర్శి గంటా పోలి నాయుడు , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుౖ

## నేడు భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం లో స్పందన కార్యక్రమం

భీమునిపట్నం, జనవరి 07, మేజర్ న్యూస్ : జోన్- జీవీఎంసీ జోనల్ కమిషనర్ వారు నేడు అనగా తేదీ: 08/01/2024 సోమవారం నాడు జోనల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తునట్లు జోనల్ కమీషనర్ బి. రాము ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు స్పందన కార్యక్రమం కొనసాగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్-%×%, జీవీఎంసీ జోనల్ కమిషనర్ మరియు అధికారులు పాల్గొని ప్రజల యొక్క వినతులను స్వీకరిస్తారని తెలిపారు.

## బైరా ఫౌండేషన్ ద్వారా నాలెడ్జ్ స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తాం

### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



**అనకాపల్లి రూరల్, జనవరి7, మేజర్న్యూస్:** పట్టణంలోని సన్ క్యాస్టిల్ హోటల్ నందు అనకాపల్లి పార్లమెంటు పరిధిలో గల పలువురు యువతకు బైరా దిలీప్ చక్రవర్తి ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతతో మమేకమైన బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి. అనకాపల్లి పార్లమెంట్లో వివిధ నియోజకవర్గాల నుంచి తనకు మద్దతుగా విచ్చేసిన వందలాది మంది యువకులతో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి చేయడానికి చాలా వనరులు ఉన్నాయని, ఇప్పటివరకు విశాఖపట్నం నీడలో అనకాపల్లి ప్రాంతం ఉండిపోవడం వలన అనకాపల్లి ప్రాంతానికి తగిన ప్రాధాన్యం లభించలేదని అన్నారు. అనకాపల్లి ప్రాంతంలో ఫార్మాసుటికల్ కంపెనీలు, దుస్తులు తయారీ కంపెనీలు, అలాగే వ్యవసాయ రంగ పరంగా చెరుకు, వరి, కొబ్బరి, వాణిజ్య పంటలు, అలాగే తీర ప్రాంతంలో మత్స్యకారులు వేట ద్వారా లేదా చేపల పెంపకం ద్వారా వ్యవసాయం, ఇలా చాలా రకాలుగా అనకాపల్లి జిల్లా అన్ని రకాల రంగాలలో వనరులు ఉన్నప్పటికీ, స్థానిక యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం బాధ అనిపించిందని అన్నారు. వివిధ కంపెనీల వారికి తగినట్లుగా స్కిల్స్ లేకపోవడం వలన స్థానిక యువతుకు ఉపాధి అవకాశాలు ఇవ్వలేకపోతున్నామని, లారస్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణతో మాట్లాడినప్పుడు ఆయన నాతో చెప్పడం జరిగిందని అన్నారు. దీని కనుగుణంగా అనకాపల్లి జిల్లాలో చదువుకున్న యువతను పర్సనాలిటీ డెవలప్మెంట్, స్పెషల్ స్కిల్స్ పెంపొందించుటకు మా బైరా ఫౌండేషన్ ద్వారా నాలెడ్జ్ స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నానని చెప్పారు. యువత వ్యవసాయాన్ని, రాజకీయాన్ని ఒక ఉద్యోగంలా ఆచరించాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. యువత చెడు మార్గాలు పట్టకుండా సమాజం పట్ల, సమాజ శ్రేయస్సుకు, సమాజ అభ్యున్నతికి తమ వంతు యువత కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువకులందరూ దిలీప్ చక్రవర్తికి పూర్తి మద్దతు ప్రకటించి ఒక సైన్యంలా మీ వెంట ఉంటామని, మీలాంటివారు మా అనకాపల్లికి రాబోయే రోజుల్లో ఎంపీ గెలిచి, పార్లమెంట్లో స్థానిక సమస్యలపై అనకాపల్లి గళాన్ని వినిపించాలని పాల్గొన్న యువత అందరూ కోరారు. ఈ సమావేశంలో రఘు వర్మ, బ్రహ్మ నాయుడు, నరసింగ రావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కంటకాపల్లెలో నూతన పింఛన్లు పంపిణీ



**కొత్తవలస జనవరి7,మేజర్ న్యూస్:** కొత్తవలస మండలంలోని , కంటకాపల్లి గ్రామ సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన మూడు వేల రూపాయల పెంచలను నాయకులు మదిన అప్పల రమణ. పి ఎస్ఎన్ పాత్రుడు చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పింఛన్లు పెంచడమే కాకుండా కొత్త పింఛన్లు మంజూరు చెయ్యడం వల్ల గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. వైఎస్సార్ పింఛన్లు కానుక ప్రతి ఏటా పింఛన్లు సొమ్ము పెంచడంతో 3000 రూపాయిలు వరకు పెన్షన్ పెంచి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదింటిలో పెద్దకొడుకులా అండగా నిలుచున్నారు అన్నారు. దేశం లో ఎక్కడ లేని విందంగా అవినీతి లేకుండ అర్హులైన అయిన ప్రతి పేదవాడికి వాలంటీర్ ద్వార ఇంటి ఇంటికి అందజేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి లత సచివాలయం సిబ్బంది. నాయకులు మదిన ప్రకాష్ వార్డు మెంబర్లు తూర్పల్లి రాము కళ్లెంపూడి లక్ష్మి గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక

### - ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ వేణుగోపాలరావు

### విశాఖపట్నం లయన్స్ క్లబ్ వేదికగా సమావేశం




విజయనగరం టౌన్ జనవరి 7(మేజర్ న్యూస్ ):న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయింది. ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ వేణుగోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశాఖపట్నంలోని లయన్స్ క్లబ్ వేదికగా శనివారం న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారిగా నమ్మి శ్రీనివాసరావు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్( సిఐడి )వ్యవహరించగా, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ నుండిఎం.వి మాణిక్యాలరావు, టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియ నుంచి కె శ్రీహరి పరిశీలకుగా హాజరయ్యారు. వీరు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేపించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సిహెచ్ వేణుగోపాలరావును జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గురనా అయ్యలు, క్రీడాసంఘాలు, క్రీడా అభిమానులు అభినందనలు తెలిపారు

## పోలీసులు దాడుల్లో 116 మద్యం సీసాలు" ఇద్దరు వ్యక్తులుపై కేసు. సిఐ చంద్రశేఖర్



**కొత్తవలస జనవరి7, మేజర్న్యూస్:** కొత్తవలస మండలంలోని పలు గ్రామాలలో సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మద్యం రవాణా చేస్తున్న వారిపై దాడులను నిర్వహించారు ఈ దాడుల్లో భాగంగా దేశపాత్రునిపాలెం సమీపంలో గల ఒక లేఔట్ లో 202 కాలనీ చెందిన ఎర్ర మహేష్ అనే వ్యక్తి 100 మద్యం సీసాలతో పట్టుబడుగా. అదేవిధంగా చిన్ని పాలెం గ్రామనికి చెందిన బొడ్డు అప్పలరాజు దగ్గర 16 మద్యం లభ్యం కాగా ఇద్దరు దగ్గర ఉన్న 116 మద్యం సీసాలను సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులు పైన కేసు నమోదు చేసినట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు దాడుల్లో ఆయనతో పాటుగా ఏ ఎస్ ఐ రాజులు. రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో కుంతీమాధవస్వామి నవనీతోత్సవం.



**పద్మనాభం, జనవరి 7,మేజర్ న్యూస్:** పద్మనాభం గ్రామంలో అనంత పద్మనాభస్వామి గిరి దిగువ బాగంన వేంచేసియున్న కుంతీ మాధవస్వామి నవనీతోత్సవంను ఆదివారం భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయితే అర్ధరాత్రి నుండి సుమారు ముప్పై కేజీల వెన్నతో ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాంజనేయస్వామి వైదిక బృందం స్వామివారిని అందంగా అలంకరించారు. వేకువ జామునుండి భక్తలలు స్వామివారి దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబుతో పాటు భక్తులు స్వామి వారికి విశేష పూజలు చేసారు. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో స్వామి వారికి నవనీయోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మనాభం, ఎర్రినాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, జనవరి 7,మేజర్ న్యూస్:**అనకాపల్లి లో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు 53 వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి అసెంబ్లీ నియోజవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఐ.ఆర్.గంగాధర్ మాట్లాడుతూ బొడ్డు శ్రీనివాసరావు నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా, మండల కమిటీ లను పూర్తి చేసారని శ్రీనివాసరావు ను కొనియాడారు. అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి షర్మిలమ్మ రాకతో పార్టీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దాసరి సంతోష్, అనకాపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కట్టుమ్మురి స్నుకఅప్పారావు, కసింకోట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సనెడ గజ్జాలు ,అనకాపల్లి మండల కమిటీ నాయకులు రాంప్రసాద్, డిబిఎస్ యు జిల్లా కన్వీనర్ కొల్లి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవిఎంసీ 2 వార్డు లో కార్పొరేటర్ పర్యటన...

**తగరపువలస జనవరి,7 మేజర్ న్యూస్:**జి.వి.యం.సి. రెండవ వార్డులో వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి గారు పర్యటనలో భాగంగా పారిశుద్య కార్మికులు సమస్యని పరిష్కరించి వార్డు లో కొన్ని రోజులుగా పేరుకుపోయిన చెత్త, వ్యర్ధపదార్ధంలు, తొలగించి మురుకి కలువాలని శుభ్రం చేసి ప్రజలను, పరిసరాలని పారిశుధ్యం నుండి విముక్తి కలిగించాలని అధికారులని కోరారు. మరియు ముందుగా అధికారులు ఈ విషయమై స్పందించి ప్రజలని అనారోగ్యాల






బారిన పడకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు గారు, జీరు సత్యం, చిల్ల ఎర్రయ్య రెడ్డి, చిల్ల అప్పలరెడ్డి (మాస్టర్), సరగడ గోపి రెడ్డి, చిల్ల సూరి రెడ్డి, జీరు ఈశ్వర రావు మరియు తెలుగుదేశం కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సతీ సమేతంగా స్వామి వారి సన్నిధిలో మాజీ మంత్రి అవంతి



భీమునిపట్నం, జనవరి 07, మేజర్ న్యూస్ : అన్నవరం పుణ్య క్షేత్రం లో కొలువైన రమాశతి శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని దైవ ప్రసాదం స్వీకరించి సతీ సమేతంగా స్వామి వారి మెండైన ఆశీర్వాదాలు పొందుకున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరి. తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్ని తాకిన సన్ స్కూల్ సంక్రాంతి సంబరాలు



**భీమునిపట్నం, జనవరి 07, మేజర్ న్యూస్ :** స్థానిక సన్ స్కూల్ నందు నిర్వహించిన సంక్రాంతి సంబరాలను సన్ స్కూల్ కరెస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ మరియు శ్రీమతి లక్ష్మి లావణ్య దంపతులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోగి మంటలు, అష్ట లక్ష్ములు, బళ్ల వేషాలు, సోదెమ్మ, హరి దాసు, కొమ్మ దాసు, జంగమయ్య, తప్పెట గుళ్ళు, కోలాటం, కోయ డాన్స్, పేకాట రాయుళ్లు, కోడి పందాలు, బొమ్మల కొలువు, శకుంతల, విష్ణుమూర్తి, లక్ష్మి దేవి, గోదా దేవి, వేష ధారణలతో విద్యార్థులు ఎంతగానో అలరించారు. ప్రత్యేకంగా పులి వేషాలు మరియు కర్ర సాము చేసిన విద్యార్థిని, విద్యార్థులు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఇవే కాకుండా వివిధ రకాలతో ఏర్పాటు చేసిన తిను బండారాలు మరియు బొమ్మలు అమ్మే దుకాణాలతో పూర్తిగా పండుగ వాతావరణం కనిపించింది. సన్ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, విద్యార్థులు ఈ బాల్య దశ నుండే మన తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకొని, వాటిని పాటించాలనే ఉద్దేశంతోనే ఈ సంక్రాతి ని ప్రతి సంవత్సరం ఇంత వైభవంగా చేస్తున్నామని తెలియజేసార్చు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులే కాకుండా, పరిసర ప్రాంత ప్రజలు కూడా వీక్షించి ఆనందించారు.

## రెస్టారెంట్,దాబాలు నిబంధనలు పాటించాలి

**అచ్యుతాపురం జనవరి 7 మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రెస్టారెంట్, దాబాలు యాజమాన్యంతో నూతనంగా బాత్యతలు తీసుకున్న సిఐ ఎమ్ బుచ్చి రాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ బుచ్చి రాజు మాట్లాడుతూ కంపల సరిగా దాబాల్లో సిసి కేమారాలను ఏర్పాటు చేయాలి. రెస్టారెంటులు దాబాలు నిర్ణయించిన సమయంలో మూసి వేయాలి, దాబాల్లో, రెస్టారెంట్లో మద్య పానీయాలు తీసుకోవడం మంచిది కాదు. ఎవురు అయిన మీ దాబాలు, రెస్టారెంట్ సమీపంలో అనుమాన స్పందన గా కనిపిస్తే పోలీసులుకు సమాచారం వెంటనే అందించాలి. మీ రెస్టారెంట్, దాబాలు ముందు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి. మీ దాబాలు ముందు మద్యం అనుమతి లేదని మీరే తెలపాలని స్థానిక సీఐ ఎమ్.బుచ్చిరాజు సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు.

## చేనేత కార్మికులకు పరికరాలు సోలార్ లైటింగ్ యూనిట్లు పంపిణీ



**పాయకరావుపేట జనవరి 7 మేజర్ న్యూస్:**పాయకరావుపేటలో నిర్వహించిన క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమంలో చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేయబడిన చేనేత పరికరాలు మరియు సోలార్ లైటింగ్ యూనిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సభ్యురాలు బిశెట్టి సత్యవతమ్మ, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, రాజం ఎమ్మెల్యే మరియు వైకాపా పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, ఉమ్మడి విశాఖ వ్యవసాయ సలహా మండలి చైర్మన్చిక్కల రామారావు,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ విచ్చేశారు. అతిథులు చేతుల మీదగా రూ. 24 లక్షల చెక్కుని చేనేత కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రచార కమిటీ విభాగ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా శ్రీను,ఇసరపు తాతారావు,పి.ఎ.సి.ఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా మరియు మండల ముఖ్య నాయకులు,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ఫర్ దపీపుల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలో మరువలేనివి

### డిప్యూటీ తహసిల్దార్ రమేష్



**కొత్తవలస జనవరి7, మేజర్న్యూస్:** కొత్తవలస మండలంలోని తుమ్మకాపల్లి గేటు సమీపంలో గల పార్డా పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలో మరువలేనివని కొత్తవలస డిప్యూటీ తహసిల్దార్ రమేష్ అన్నారు ఈ మేరకు ఆయన ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంటరి వృద్ధులకు డిప్యూటీ తహసీల్దార్ రమేష్ గోపి విజయలక్ష్మి మూర్తి సహాయ సహకారాలతో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన చేతుల మీదగా 42 మంది ఒంటరి వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి వస్త్ర దాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్థ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ అయినా విశ్వనాథ్ హరికుమార్ చిన్న వయసులోనే ఇంతటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు ప్రతి నెల వృద్ధులను నెల తప్పకుండా ఒకటో తారీకు నే వారికి తినేందుకు సరుకులు పంపిణీ అందించడం అనేది చిన్న విషయం కాదని అంతా పెద్ద కార్యక్రమాన్ని బజస్కంధాలపై వేసుకొని వృద్ధులకు నెలలు సరిపడే సరుకులు వృద్ధులకు అందజేయడంఆయన సేవకు నిదర్శనమని అన్నారు అయితే. ఈ ట్రస్ట్ నిర్వహణకు కాస్త స్థలం విషయం అడగడం జరిగిందని ఈ విషయాన్ని అధికారులు అడిగి తమ వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర మాస్టర్ గోపి. డాక్టర్ రవి. ట్రెజరర్ శ్రవణ్ కుమార్. సెక్రెటరీ రవి. సభ్యులు నగేష్ ఈశ్వరరావు గోవిందరావు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# స్కూబా డైవర్ల సేవలు స్ఫూర్తిదాయకం

- జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

**విశాఖపట్నం, జనవరి 7,మేజర్‌న్యూస్:** విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎకో-వైజాగ్ కార్యక్రమాల నేపధ్యంలో ఎకో-క్లీన్ ,ఎకో-బ్లూ, ఎకో-జీరో ప్లాస్టిక్ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రుషికొండ సముద్ర ప్రాంతంలో ప్లాటీపస్ ఆర్గనైజేషన్ స్కూబా డైవర్లు సముద్రంలో వ్యర్థాలను వెలికి తీసి అందరికీ ఆదర్శంగా నిలుస్తూ, విశాఖ నగరానికి సహకరించడం అభినందనీయమని, అందరికీ స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ కమిషనర్





సీఎం.సాయికాంత్ వర్మ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఆదివారం జీవీఎంసీ జోన్ 2 లోగల ఋషికొండ సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ ఎకో – వైజాగ్ కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ మరియు యు.సి.డి ప్రాజెక్ట్ అధికారి డి.లక్ష్మి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్లాటిపస్ ఆర్గనైజేషన్ స్కూబా డ్రైవర్లు స్కూబా డైవింగ్ ద్వారా సముద్రంలో గల ప్లాస్టిక్ ,క్లాత్ ,ఇతర వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాన్ని చేపట్టడమైనదన్నారు. బీచ్ తీర ప్రాంతాల్లో వ్యర్థాలను వెలికి తీసేందుకు ఇప్పటికే బీచ్ క్లీనింగ్ మిషన్లను జీవీఎంసీ అందుబాటులో ఉంచి నిత్యం పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నాయన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా సముద్రతీరాల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నందున, స్కూబా డైవర్లు, నగరంలో యువతీ యువకులు మేము సైతం ప్లాస్టిక్ వ్యర్థాలను వెలికి తీస్తామంటూ సముద్రంలో స్కూబా డైవింగ్ ద్వారా ఆదివారం సుమారు మూడు టన్నుల వరకు ప్లాస్టిక్, క్లాత్, ఇతర వ్యర్థాలను ప్లాటీపస్ ఆర్గనైజేషన్ వారు వెలికి తీసి జీవీఎంసీ ద్వారా విశాఖ నగరానికి సహకరించడం పలువురికి స్ఫూర్తిదాయకం, అభినందనీయమని కమిషనర్ తెలిపారు. ఆర్కే బీచ్, రుషికొండ బీచ్ లతోపాటు సాగర్ నగర్, మంగమ్మ వారి పేట, యారాడ బీచ్ లలో కూడా స్కూబా డైవింగ్ బృందాల సహకారంతో వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాన్ని జీవీఎంసీ చేపడుతుందన్నారు. సాంకేతిక పరంగా జీవీఎంసీ సహకరించినట్లయితే ఈ సేవలను మేము నిత్యం కొనసాగిస్తామని ప్లాటిపస్ ఆర్గనైజేషన్ ప్రతినిధి సుభాష్, స్కూబా డైవర్లు జీవీఎంసీని కోరినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు కమిషనర్ ప్రకటన ద్వారా తెలిపారు. నగరంలో గల ఇతర స్కూబా డైవింగ్ ఆర్గనైజేషన్ బృందాలు కూడా బీచ్ లలో వ్యర్థాలు వెలికి తీసే సేవా కార్యక్రమాల్లో పాల్గొవాలని కమిషనర్ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ ఎన్. కిషోర్, జీవీఎంసీ ఎస్.ఆర్.యు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ



**విశాఖపట్నం, జనవరి 7,మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం జనవరి 8వ తేదీన (సోమవారం) ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజనీరింగ్ మొదలైన విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు స్వయంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేయగలరని తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని తక్షణమే రద్దుచేయాలి




**విశాఖపట్నం, జనవరి 7,మేజర్‌న్యూస్:** విశాఖలో జివో నెం 2 కాపీలు దగ్ధం చేసిన అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాలురాష్ట్ర వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె అణచివేతకు ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తక్షణమే ఈ చట్టం జివో నెంబరు 2ను రద్దుచేయాలని జగదాంబ సెంటర్‌లో జివో కాపీలు దగ్ధం చేసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని గత 27రోజులుగా పట్టుదలగా సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి సచివాలయ సిబ్బందితో పనిచేయించాలని భావించి విఫలం చెందింది. 5వ తేదీ నుండి విధుల్లో చేరకపోతే ఉద్యోగాలు తొలగిస్తామని కలెక్టర్ల ద్వారా నోటీసులు జారీచేయడంతో 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలకు దిగి పోరాటం మరింత తీవ్రతరం చేసారు. ప్రజలు, కార్మిక, ప్రజాసంఘాలు, ప్రతిపక్షపార్టీలు, వామపక్షపార్టీలు వీరి పోరాటానికి మద్దతు పెరగడంతో ప్రభుత్వం అత్యవసర సర్వీసుల పేరుతో ఈ నెల 6న జివో నెంబరు 2ను విడుదలచేసి ఎస్మా చట్టాన్ని తెచ్చింది. గతంలో చంద్రబాబు నాయుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఈ రకంగానే కార్మికపోరాటాలరె అణిచివేసేందుకు ఉద్యోగులపై వేటు ఎస్మాను ప్రయోగించడంతో ప్రభుత్వాలనే కోల్పోయారన్నది జగన్‌మోహన్‌రెడ్డి గుర్తురెగాలన్నారు. ఇప్పుడు వైసిపి ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తాదని, తక్షణమే అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె డిమాండ్లు పరిష్కారం చేయాలని, ఎస్మాచట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఇది ప్రజా ఉద్యమంగా మలుస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఎఐటియు జిల్లా నాయకులు పడాల రమణ, ఎఐసిటియు నాయకులు దేవా, ఐఎఫ్‌టియు మల్లన్న, సిఐటియు నాయకులు వై.రాజు, వి.కృష్ణారావు, నర్సింగరావు, ఎం.సూరీడు, ఎం.కామేశ్వరరావు, జి.పోలేశ్వరరావు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె.నాయుడు, మణికంఠ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సంతోష్, కె.గణేష్ తదితరులు పాల్గొన్నారు.జివో కాపీలు దగ్ధం చేయనీయకుండా పోలీసులు అడ్డుతగిలారు. అయినా పోలీసులను చేధించుకొని జివో కాపీలు దగ్ధం చేసారు.

## చెరువు కాలుష్యంపై రైతుల దీక్షకు బిజెపి నాయకుల మద్దతు



**పరవాడ ,జనవరి 7, మేజర్ న్యూస్:** చెరువు కాలుష్యంపై రైతుల నిరసన దీక్షకు మద్దతు గా బీజేపీ పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ గొర్లి రామునాయుడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు రైతులకు తమ మద్దతును తెలిపారు. పరవాడ గ్రామంలో రాంకీ యాజమాన్యానికి వ్యతిరేకంగా రైతులు చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం నాటికి 29వ రోజుకి చేరింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ గొర్లి రామునాయుడు దీక్షలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా కాలుష్య వ్యర్థ రసాయనాలను అక్రమంగా కాలువల్లోకి, చెరువుల్లోకి విడుదల చేస్తూ రైతుల పొట్ట కొడతున్నారని, దీని కారణంగా రైతులు పండించే పంటలు దిగుబడి రాక నష్టపోతున్నారని, మత్స్య సంపద నాశనం అవుతుందని, రైతులు అనారోగ్యం పాలవుతున్నారని మండిపడ్డారు. ఈ ఫార్మా కంపెనీలు వెదజల్లే కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల్లో నీటి వనరులు కాలుష్యం అయి, ప్రజలు క్యాన్సర్, చర్మ సంబంధిత వ్యాధులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీ సంస్థ యజమాని రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాజ్యసభ సభ్యుడు కావడం కారణంగా సదురు రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడానికి అధికారులు ముందుకు రావడం లేదని మండిపడ్డారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగే వరకు రైతుల దీక్షకు తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ పట్టాభి ప్రసాద్, బి.ఎం.ఎస్ నాయకులు సోమశేఖర్, స్థానిక సామాజిక వేత్త కూండ్రపు సోమునాయుడు, బండారు రాజు, చుక్క గోపి, రైతులు ఎస్ఎస్ నాయుడు, పైల నాయుడు, చుక్క తాతబాబు, పైల పైడికొండ తదితరులు పాల్గొన్నారు.

## 12 వ వార్డులో పెన్షన్ అందజేసిన కార్పొరేటర్ రోహిణి



**ఆరిలోవ, జనవరి 7, మేజర్ న్యూస్ :** జివీఎంసీ ,12వ వార్డు ఆరిలోవ పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంగణంలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మాట తిప్పని మడమ తిప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని మరోసారి నిరూపించారు. ఆనాడు ఎన్నికల హామీల లో భాగంగా అవ్వ తాతలకు పెన్షన్ 3వేల వరకు పెంచుతానని హామీ ఇచ్చి నెరవేర్చారు. అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు తోచిన విధంగా విమర్శించుకుంటూ పోతున్నారు. వారికి కాలమే తగిన సమాధానం చెబుతుంది. మరో ముప్పై ఏళ్ళు జగన్మోహన్ రెడ్డి ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటారని అన్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ వార్డెన్ సత్తి మందా రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కన్నెటి సుబ్బారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు బోని శ్రీనివాస రావు, కొండమ్మ, రొంగలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం



**ఆనందపురం,జనవరి 7 మేజర్ న్యూస్:** ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకుని నేటికీ 22 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మిత్రులందరికీ ఆత్మీయంగా ఆదివారం ధారపైడి తల్లమ్మ గుడివద్ద ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరి కష్ట సుఖాలలో అందరం పాలుపంచుకోవాలని ఆనందంగా మాట్లాడుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎప్పటిలాగే ప్రతి ఏటా కూడా మనం ఒకచోట కలుసుకొని , అప్పటి చదువుకున్న రోజుల్లో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ఎంత చక్కటి కార్యక్రమానికి అందర్నీ ఒకే తాటిపై నడిపించిన శ్రీను బంగార్రాజుకు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రీన్ డేల్ స్కూల్లో 2024 ఉత్సవాలు



మధురవాడ˝జనవరి 07: మేజర్ న్యూస్ మధురవాడ లా కాలేజీ రోడ్లో గల గ్రీన్ డేల్ స్కూల్లో 2024వ సంవత్సర వేడుకలు ఈ నెల 5,6,7 తేదీలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్కూల్ ప్రిన్సిపల్ ప్రధాన పాత్ర వహించారు. ఈ సందర్భంగా పలు రకాల ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, వంటి 40 రకాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూళ్లు నుంచి విద్యార్థులు వచ్చి ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రీన్ డేల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ ఎస్ పి రవీంద్ర మరియు స్కూల్ సమన్వయకర్త ఎస్ విజయ్ రవీంద్ర చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి మల్లికా మనోజ్ వైభవ్ జ్యువెలర్స్ ఎండి సి సిద్ధార్థ కరణి సిన్నార్ ఫార్మా డైరెక్టర్ మరియు విద్యాసాగర్ నాయుడు ఎస్పీ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యాదాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన స్కూల్ సిబ్బందికి మరియు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు

## అనంత పద్మనాభస్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి గుడివాడ అమరనాథ్



**పద్మనాభం, జనవరి7, మేజర్ న్యూస్:** పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామిని ఆదివారం రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమరనాథ్ దర్శించుకొని విశేష పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాంజనేయస్వామి ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణ కలశతో మంత్రి అమరనాథకి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అర్చకులు అమరనాధను వేదమంత్రాలతో దీవించారు. అలాగే లక్ష్మిదేవికి విశేష పూజలు చేసారు. అనంతరం అర్చకులు అనంత పద్మనాభస్వామి ఆలయ స్థల పురాణం మంత్రికి వివరించారు. అయితే మంత్రి అమరనాథ్ పద్మనాభం రావడం ఎంపీపీ రాంబాబుకి, మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావుకి, మిగిలిన నాయకులకు గాని తెలియక పోవడం పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్ర పటంను అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాలాడ పాప, నాయకులు పద్మనాభం,పాల్గొన్నారు.

## వీలైనంత త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు



విశాఖపట్టణం, జనవరి 7, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ప్రక్రియను పూర్తి చేసేందుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అధికారులకు సూచించారు. జీవో నెం.535లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జర్నలిస్టుల హౌసింగ్ స్కీంపై కమిటీ సభ్యులతో జాయింట్ కలెక్టర్ ఆదివారం జూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో కమిటీ సభ్యులు వారి అభిప్రాయాలను వెల్లడించారు. త్వరగా ప్రక్రియను పూర్తి చేసేందుకు అందరం సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు. ముందుగా జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ కన్వీనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఉప సంచాలకులు వి. మణిరామ్ వచ్చిన దరఖాస్తుల వివరాలను వెల్లడించారు. ఇప్పటి వరకు మొత్తం 821 దరఖాస్తులు అందాయని, అందులో స్టేట్ హెడ్ క్వార్టర్ 373, విశాఖపట్టణం జిల్లాకు చెందినవి 448 ఉన్నాయని వివరించారు. ఆన్లైన్ పరిశీలన దశలో ఉన్న మరికొన్ని దరఖాస్తులు ఇంకా అందనున్నాయని తెలిపారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్టణం నగర పరిధిలో వివిధ ప్రాంతాల్లో భూములను గుర్తించాలని, జీవోలో పేర్కొన్నట్లుగా జర్నలిస్టు వాటా 40 శాతం విలువ ఎంత ఉంటుందో తెలపాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. జర్నలిస్టులు కోరుకున్న ప్రాంతాల్లో స్థలాలు మంజూరు చేసేందుకు ఆయా ప్రాంతాల్లో భూమిని గుర్తించాలని ఆర్డీవోలను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను నియోజకవర్గాల వారీగా విభజిస్తూ వివరాలను తనకు సమర్పించాలని సమాచార పౌర సంబంధాల శాఖ డీడీకి సూచించారుజర్నలిస్టుల 40 శాతం వాటా చెల్లింపుపై కమిటీ సభ్యులను జాయింట్ కలెక్టర్ స్పష్టత కోరగా మూడు కేటగిరీలుగా స్థలాలను విభజించాలని, వారి ఆర్థిక వెసులుబాటు మేరకు స్థలాలను ఆప్ట్ చేసుకుంటారని కమిటీలోని జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని తెలిపారు. ఆర్డీవోలు, డీఐపీఆర్వో, జర్నలిస్టు సభ్యులు ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారి సలహాలు, సూచనలు అందజేశారుసమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, కమిటీ కన్వీనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఉప సంచాలకులు వి. మణిరామ్, సభ్యులు కె. రాఘవేంద్ర రెడ్డి, బి. రవికాంత్, పీఏ రావు, ఇ-సెక్షన్ సూపరింటెండెంట్ రామారావు పాల్గొన్నారు

## లారీ డ్రైవర్లు ధర్నా



**ఆనందపురం జనవరి 7 మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం లారీ డ్రైవర్ల పై ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన చట్టాలను రద్దు చేయాలని కోరుతూ, అలాగే డ్రైవర్లపై కఠినమైన పది సంవత్సరాల యాక్సిడెంట్ జైలు శిక్ష తో పాటు 7 లక్షల రూపాయల అపరాధ రుసుమును రద్దు చేయాలని, కోరుతూ మండలంలో,వేయవలసిన జంక్షన్ దగ్గర ఆదివారం లారీ డ్రైవర్లు ధర్నా చేపట్టారు. తమ యొక్క అనుకూలమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సూర్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అప్పారావు, కిలాని శ్రీనివాస్ తదితర లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ 24 గంటల రిలే నిరాహార దీక్షలు

### ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వి. రామాంజనేయులు




**విశాఖపట్నం, జనవరి7, మేజర్‌న్యూస్:** నేటికి 27 రోజులుగా అంగన్వాడీ సమ్మె జరుగుతుంది. ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ జీవో నెంబర్ 2 ని తీసుకొచ్చింది. ఈ నిర్బంధ చర్యల ఆపాలి అని, అలాగే అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నేటి 24 గంటల రిలే నిరాహార దీక్షలను ప్రముఖ న్యాయవాది, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బీవీ రామాంజనేయులు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ఎస్మా చట్టాన్ని తక్షణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చరిత్రలో న్యాయం కోసం జరిగిన ప్రతి ఉద్యమం గెలిచిందని గుర్తు చేశారు ఈరోజు ఈ దీక్షా శిబిరానికి ఐలు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు గారు, పూర్ణిమ గారు, తెలుగుదేశం పార్టీ లీగల్ అడ్వైజరీ కమిటీ నాయకులు లోడగల కృష్ణ గారు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య గారు సంఘీభావం తెలిపారు. ఈరోజు 24 గంటల రిలే నిరాహార దీక్షల్లో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం వి కే పార్వతి, కె.కిరణ్మయి, ఎస్ దుర్గాదేవి, పి. లక్ష్మి, ఎస్ సింహాచలమ్మ, సుజాత, బి. రావణమ్మ, బి.శాంతి పాల్గొన్నారు.

## తగరంపూడిలో జాతరలా కోలాటం పోటీలు.





**అనకాపల్లి రూరల్, జనవరి 7, మేజర్ న్యూస్:** మండలంలోని తగరంపూడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన కోలాటం పోటీలు జాతరను తలపించే విధంగా కొనసాగాయి. గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తగరంపూడి పరిసర 12 గ్రామాలలో గల కోలాటం గ్రూప్ ల కళాకారులకు పోటీలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ పోటీలలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి పాల్గొన్న కళాకారులందరికి చిరు సత్కారాలు చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు, వైస్ ఎంపిపి అయితా ఆనంద రాము, వార్డు మెంబర్లు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొని సర్పంచ్ యాదగిరి అప్పారావు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 79 వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం



పరవాడ, జనవరి 7, మేజర్ న్యూస్:జీవీఎంసీ 79 వ వార్డు పరిధి లో గలదే శపాత్రునివానిపాలెం బూత్ నెంబర్ 234,235,236,237. లలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు 79 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో, వార్డు అధ్యక్షులు మచ్చ శివకుమా ర్ , ఏరియా ఇంచార్జ్ కర్ణ అప్పారావు , డి అర్జున్, బూత్ కన్వీన ర్లు రామకృష్ణ, జాజుల చిన్నారావు, గ్రామ పెద్దలు కర్రి రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా అయోధ్య రాముని శోభయాత్ర

- పూజిత అక్షింతలు కలశం ఊరేగింపు
- శ్రీరామ స్మరణంతో మారుమ్రోగిన అలమండ



**దేవరాపల్లి, జనవరి 7,మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎం .అలమండ గ్రామంలో ఆదివారం అయోధ్య రాముని శోభయాత్ర అంగరంగ వైభవంగా కోలాటాల నడుమ సంప్రదాయబద్ధంగా అక్షింతలు ఊరేగింపు నిర్వహించారు. శ్రీరామ నామస్మరణంతో రామాలయంలో ప్రారంభమై అలమండ పురవీధుల్లో మారుమ్రోగింది. మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, స్థానిక సర్పంచ్ దాడి జగన్, కలశం తలపై పెట్టుకుని గ్రామపురవీధుల్లో కలశం ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన రామాలయంలోని స్వామివారిని డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దర్శించుకుని శోభాయాత్రను తిలకించారు. అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూరె బాబురావు, పిఏసిఎస్ అధ్యక్షులు బండారు ప్రసాదరావు తదితరులు ఉన్నారు.